మొక్కుబడిగా ప్రజావాణి.

- అధికారులు గైరాజర్
- కార్యదర్శులు అంతంత మాత్రమే



నవతెలంగాణ- బాలానగర్

పల్లె ప్రాంతాలలో నివసించే ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అధికారులు రారు. కార్యదర్శులు లేరు సర్పంచులు. ఎంపీటీసీలు అసే లేరు అధికారుల పాలన ఎలా ఉంటే సమస్యలు పరిష్కారం అయ్యేది ఎలా ప్రభుత్వం సర్పంచులు ఎంపీటీసీలు,జడ్పీటీసీల పదవి కాలం ముగిసి ఏడాది గడుస్తున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామాలలో సమస్య లు అనేకం చెప్పినా పట్టించుకోని అధికారులు ఇది ప్రజా పాలన సమస్య లు రేషన్ కార్డుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు జిరాక్స్ కోసం ఎగబడు తున్నారు. ఆన్‌లైన్‌ల్లోఎంట్రీ కాకపోవటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ఎంపీటీసీ స్థానాల తుది జాబితా విడుదల

నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల ఎంపీటీసీ స్థానాలైనా 15 సెగ్మెంట్లలో ఎలాంటి అభ్యంతరాలు రాలేవని తుది జాబితాను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా ప్రాతిపదికన మండలంలో ఉన్న 42 గ్రామ పంచాయతీలో 50 వేలకు పైగా ఉన్న జనాభా ప్రకారం ఒక్కో ఎంపిటిసి స్థానానికి 3,500 ఓటర్లకు ఒక ఎంపీటీసీ స్థానం కేటాయించాలనే ప్రతిపాదనతో 15 ఎంపిటిసి స్థానాలను అధికారికంగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.గతంలో రంగారెడ్డి జిల్లా నుంచి నవాబ్ పేట మండలంలో విలీనం చేసిన 12గ్రామ పంచాయతీలను తిరిగి చౌడాపూర్ మండలంలో విలీనం చేసిన తర్వాత ఆ గ్రామాలకు సంబంధించిన 4 ఎంపీటీసీ స్థానాలు చౌడాపూర్ మండలంలో కలపడం జరిగిందని సూచించారు అనంతరం పలు గ్రామాల్లో నీటి పారుదల అసిస్టెంట్ ఇంజనీర్ శమీవుల్లాఖాన్ ఆద్వర్యంలో తాగునీటి సమస్యలపై పర్యటించి అక్కడి సమస్యలపై ఆరా తీసారు. కార్యక్రమంలో ఎంపీఓ భద్ర నాయక్ సిబ్బంది హర్షరెడ్డి ఇలియాస్ పాల్గొన్నారు.

ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో హన్మగాళ్ల జంగయ్య కూతురు మమత వివాహానికి 10,000/- రూపాయలు అభిమన్యు రెడ్డి బీఆర్ఎస్ పార్టీ యువనేత, యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు.రాజాపూర్ మండలంలో సింగమ్మగూడ గ్రామపంచాయతీలోని దంజ్య తాండకు చెందిన కేతావత్ బాల్యానాయక్ కూతురు గంగోత్రి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు, మాజీ ఎ.ఎమ్.సి డైరెక్టర్ అల్లే తిరుపతయ్య,బిమగాళ్ల నర్సింహులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రంజిత్ నాయక్, కాట్రావత్ వాల్యా నాయక్, విస్లావత రఘునాయక్, తిరుపతి నాయక్, జీవన్ నాయక్, మూడవత్ లింబ్య నాయక్, తండావాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీకే షోటోకాన్ కరాటే విద్యార్థులకు పతకాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో సోమవారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో జీకే మాస్టర్ షోటోకాన్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీల్లో ఆయా విభాగాల్లో 20 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 16 మంది రజత పతకాలు, 28 మంది కాంస్య పతకాలు పొందినట్లు ఆయన తెలిపారు. ఎంపీ డీకే అరుణ చేతులమీదుగా విద్యార్థులు మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.క్రిష్ణయ్య సీనియర్ కరాటే మాస్టర్లు రవికుమార్ , శివకుమార్ అభినందించారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

నవతెలంగాణ -నవాబ్ పేట

నవ పేట్ మండల కేంద్రంలో ఉన్న హనుమాన్ దేవాలయం దగ్గర 7లక్షల రూపాయల అంచనాలతో సీసీ రోడ్డు మూడు లక్షల రూపాయల అంచనాలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి అనే నినాదంతో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. .ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్, యువజన అధ్యక్షులు నీలకంఠం, బంక ఆంజనేయులు, చీర్ల సత్యం,ఎరుకల రాము, కొల్లి నర్సింలు, దేవని ఆనంద్ కమ్మరి కేశవులు, బంక వెంకటయ్య, ముష్టి శ్రీను, పుట్టి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఆర్సీ కమిటీ తెలంగాణ సభ్యులుగా కిషన్ నాయక్

నవతెలంగాణ నవాబ్ పేట



హెచ్ఆర్సి జాతీయ కమిటీ తెలంగాణ సభ్యులుగా కిషన్ నాయక్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ తనకు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ సీ మెంబర్ గా ఎంపిక చేసిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మాదవరావు ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి కమిటీ సభ్యులుగా ఎంపిక చేసినందుకు బాదిత ప్రజలకు అండగా నిలిచి సంస్థ ఆశయాలను లక్ష్యాలను సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తానని చెప్పారు.

ఇది ఒక యజ్ఞం లా సాగుతోంది : ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మహిళా అభ్యున్నతికి దుర్గాబాయి దేశ్ ముఖ్ సంస్థ సేవలు ఒక యజ్ఞం లా కొనసాగుతున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని ప్రధాన ఆసుపత్రి దగ్గర నూతనంగా నిర్మించిన ఫిజియోథెరపీ కళాశాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భిం చారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సి ఉంది కాని సమయ భావం వల్ల ముఖ్యమంత్రి హాజరు కాలేకపోయారని తెలిపారు. కానీ ఆ అదృష్టం నాకు లభించడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన చెప్పారు. ఆంధ్ర మహిళా సభ అనేది హైదరాబాద్ లోని కాచిగూడ ప్రాంతంలో అనేక విద్యా సంస్థలు, ఆసుపత్రులు ఏర్పాటు చేసి, మహిళల కోసం పనిచేస్తూ , క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఈ సంస్థ వ్యవస్థాపకులు భారత దేశంలోనే ఒక సుప్రసిద్ధమైన స్వాతంత్ర సమర యోధులు అనేక పర్యాయాలు జైలుకు కూడా వెళ్లి స్వాతంత్రోద్యమంలో మహిళల పాత్ర కూడా ఉందని దుర్గా బాయి దేశ్ ముఖ్ తెలిపారని చెప్పారని ఆయన గుర్తు చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందా , మాజీ చీఫ్ సెక్రటరీ ఐవీ సుబ్బారావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, దుర్గాబాయి దేశ్ ముఖ్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం

- తెలంగాణ గిరిజన సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు భీమ్లా నాయక్

నవతెలంగాణ- రాజాపూర్

పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు.

ప్రజావాణికి 63 ఫిర్యాదులు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10న

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

నవతెలంగాణ మహబూబ్ నగర్

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలను వేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో ప్రజావాణి అనంతరం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం నిర్వహణ పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 10నజిల్లాలో 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా ఆల్బెండ జోల్ మాత్రలను ఇచ్చి నులిపురుగులను నిర్మూలించాలని ఆమె సూచించారు. ఫిబ్రవరి 10 న ఆల్బెండ జోల్ మాత్రలు ఇవ్వని వారు ఉంటే వారికి తిరిగి ఫిబ్రవరి 17 న ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా 1 నుండి 2 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు అల్బెండజోల్ మాత్ర నలిపి సగం మాత్ర ఇవ్వాలని,2 నుండి 3 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ఒక మాత్ర నలిపి ఇవ్వాలని,3 నుండి 19 సంవత్సరం



లు ఉన్న పిల్లలకు ఒక మాత్ర వేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.కృష్ణ మాట్లాడుతూ బావి భారత పిల్లలు చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుటకై ఈ యొక్క ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఫిబ్రవరి 10 వ తారీఖున జరుగుతుందని దీనిలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో అర్హులైన ఒకటి నుండి 19 సంవత్సరంల వయసు కలిగిన పిల్లలు 2,59,292 ఉన్నారని వారందరికీ కూడా ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని జిల్లా పేర్కొన్నారు.

చిన్నారులు చేతుల పరిశుభ్రత ,ప్రతి ఒక్కరు పాటించాలని భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత తప్పకుండా సబ్బు నీటితో చేతులు శుభ్రపరచుకోవాలని తెలిపారు. మలమూత్ర విసర్జనకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ కూడా పాదరక్షలు ధరించాలని మరుగుదొడ్లను మాత్రమే ఉపయోగించాలని నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు చేతుల పరిశుభ్రత పై డెమోద్వారా ప్రతి పాఠశాలలో అవగాహన కల్పించాలని కోరారు.ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం,డి.పి. ఓ పార్థ సారథి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు,వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త నిరసనలకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

- కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేకంగా 5న దేశవ్యాప్త నిరసన
- కార్మిక, రైతు,వ్యవసాయ సంఘాల సన్నాహక సమావేశం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఫిబ్రవరి 5వ తేదీన జాతీయ కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతృత్వంలో జరిగే దేశవ్యాప్త భారీ నిరసనలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆల్ ట్రేడ్ యూనియన్ల నేతలు పిలుపునిచ్చారు.సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ, సీఐటీయూ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సన్నహాక సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్‌టియుసీ నేతలు నల్లవెల్లి కురుమూర్తి పి.సురేష్, సాంబశివుడు, రాజు, వెంకటేష్, అల్వాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం పలుకుతూ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజలకు ఎండమావులుగా కేంద్ర బడ్జెట్ లెక్కలు ఉన్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా, వ్యవసాయ ఉపాధి హామీకి బడ్జెట్ తగ్గించడానికి వ్యతిరేకంగా, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఎంఎస్ పి చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 5న దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలో బుధవారం ధర్నా ప్రదర్శన నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నేత పి.సురేష్,టియుసిఐ నేతలు సాంబశివుడు,వెంకటేష్ సీఐటీయూ నేతలు నల్లవెల్లి కురుమూర్తి,చంద్రకాంత్, ఐఎన్టియుసి నేతలు బాబు మియా, రాజు, రైతు సంఘం నేతలు అల్వాల్ రెడ్డి, ఆంజనేయులు, టిఆర్ఎస్ కెవి నాయకులు రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు భగవంతు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హోదా అడగని ఎంపీ రాజీనామా చేయాలి

- పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జిఎంఆర్
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పైన సవతి తల్లి ప్రేమ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పాలమూరు గడ్డపై హామీ ఇచ్చి మాట తప్పిన బీజేపీ నాయకులను, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా అడగని ఎంపి డీకే అరుణ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పై నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలు స్థానిక ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, పిసిసి కార్యదర్శి వినోద్ కుమార్, సీనియర్ పార్టీ నాయకులు ఎంపీ వెంకటేష్, అధికార ప్రతినిధి జహీర్ అత్తర్ ప్రసంగించారు.జిఎంఆర్ మాట్లాడుతూ పాలమూరు గడ్డపై గతంలో ఉస్మా స్వరాజ్ స్వస్థత భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంఎస్ డిగ్రీ కాలేజ్ మైదాన గ్రౌండ్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని ప్రకటించిన విషయం వారు గుర్తు చేశారు. గతంలో కెసిఆర్ ఫామ్‌హౌస్ లోనే పండుకొని కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం లేదు అడగండి అమ్మయినా అన్నం పెడతా దన్న బిజెపి నాయకుల మాటలు బూటక మని తేలిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు ఢిల్లీ వెళ్లి అనేకసార్లు బిజెపి ప్రభుత్వం మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులపై నివేదికలు ఇచ్చిన బడ్జెట్లో పైసా కేటాయించకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీహార్ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరియు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల మీదనే ప్రేమ కురిపించిందనే విషయం చాలా స్పష్టంగా అర్థం అవుతుందని అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్ , కర్ణాటక , తెలంగాణ రాష్ట్రాలను పూర్తిగా విస్మరించి, వివక్షపూరితమైన ధోరణి తో నిర్మల సీతారామన్ వ్యవహరించారని అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. గతంలో నేను బిజెపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు , అప్పుడు పార్లమెంటు లో ఫ్లోర్ లీడర్ గా ఉన్న సుష్మా స్వరాజ్ గారితో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మీటింగ్ ఏర్పాటు చేశామని ఆ సందర్భంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హొదా ఇస్తామని ఆమె ఎన్నికల ముందు చెప్పారని, అలాగే నరేంద్రమోడీ గారు ఎంవిఎస్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన సభలో నిధులు ఇస్తామని పాలమూరు గడ్డమీద మాట ఇచ్చారని, ఈ రోజుకు దాదాపు 11 సంవత్సరాలు గడుస్తున్నా సాక్షాత్తు ప్రధానమంత్రి కూడా వారు ఇచ్చిన మాట ను తప్పారని తెలిపారు.కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, నాయకులు చలువగాలి రాఘవేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జహీర్ , ఫయాజ్, అవేజ్, రాజు గౌడ్, సంజీవ్ రెడ్డి, చర్ల శ్రీనివాసులు, ఇమ్రాన్ ఖురేషీ, ఫయీమ్, నవనీత, సామ్యూల్ దాసరి, రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పుల పోస్టర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ మిడ్జిల్

ఈనెల 7న హైదరాబాద్ లో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పుల భారీ సాంస్కృతిక ప్రదర్శన వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగాళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్



నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ మాదిగ,ఎంఈఎఫ్ నాయకులు గడ్డల విజయ్ మాదిగ,జిల్లా కార్యదర్శి శివ మాదిగ,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బుచ్చయ్య,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలయ్య,మావిల్లా వెంకటయ్య, దేవయ్య,గణేష్ మాదిగ,డప్పు సంఘ అధ్యక్షులు కొమ్ము వంశీ, రవీంద్ర, రవి,మల్లేష్ దానయ్య, కృష్ణయ్య యాదయ్య,శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మంత్రివర్యులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చర్ల కోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను బీ ఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు బాల్ రెడ్డి, బాలు, జంగారెడ్డి, నారాయణరెడ్డి, జైపాల్ రెడ్డి, భీమ్‌రాజు, బంగారు, పాల్గొన్నారు.

నవాబ్‌పేట : మండల కేంద్రంలోని భారతరత్న డాక్టర్ అంబేద్కర్ చౌరస్తాలో జనహృదయనేత, తెలంగాణ ఉద్యమ నాయకులు,మాజీ మంత్రి వర్యులు చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ,సింగల్ విండో చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడేమోని నర్సింలు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి జనహృదయనేత లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్ల ప్రేమ్ రంగా గార్డెన్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్ లు మాట్లాడారు.ఈ జన్మదిన వేడుక కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు,సింగల్ విండో చైర్మన్ మాడేమోని నర్సింహులు, మాజీ జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ వి.రాంప్రసాద్, మాజీ ఎంపీపీ అనంతయ్య,మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విస్లావత్ చందర్ నాయక్,నవాబ్ పేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పురుషోత్తం, మండల యూత్ అధ్యక్షులు మెండే శ్రీనివాస్, నాయకులు ప్రతాప్, మెండే శ్రీనివాస్, కావలి సత్యం, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



పెండింగ్ చాలాన్లు చెల్లించాలి: ఎస్సై

నవతెలంగాణ -నవాబ్ పేట



పెండింగ్ చాలాన్లు వాహన దారులు వెంటనే చెల్లించాలని, ద్విచక్ర వాహనంపై వెళ్లే సమ యంలో హెల్మెట్ ధరించాలి అని ఎస్సై విక్రమ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పోలీసు స్టేషన్ ఆవరణలో పలు రకాల వాహనాలపై ఉన్న పెండింగ్ చాలాన్లు గుర్తించి మీ సేవ కేంద్రం చాలాన్ కట్టించి వాహనదారులు రోడ్డు రవాణా నిబంధనలు పాటించాలని సూచించారు.రోడ్డు భద్రతా వారోత్సవాలు గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కారులో అయితే సీటు బెల్టు ,ద్విచక్ర వాహనంపై అయితే హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండోచ్చు అని అన్నారు.తమ మొబైల్ ఫోన్లకు అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు,ఈ మేయిల్స్, లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సైబర్ నేరస్తుల నుంచి వచ్చే కాల్స్ మెసేజ్లు క్లిక్ చేయవద్దని చెప్పారు.అనుమానాస్పద కాల్స్ సందేశాలపై (cybercrime.gov.in) లో తక్షణమే ఫిర్యాదు చేయాలని, సైబర్ నేరస్తులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తక్షణమే వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై జనార్దన్, కానిస్టేబుల్ సురేష్ బాబు ,లోకేష్, కాజా, సరిత పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి గుడికి జేకే ట్రస్ట్ విరాళం

నవతెలంగాణ నవాబ్ పేట



నవాబుపేట మండల కేంద్రంలో నల్ల రాళ్లగుట్టపై ఎనే దగ్గర వెలసిన తిరు మల వెంకటేశ్వర స్వామి పురాతన ఆలయం నిర్మాణం కొరకు గొర్ల రవి బృందం సంప్రదించి ఆలయ అభివృద్ధికి తోడ్పా టును అందిస్తానని భక్తుల కోరిక మేరకు సింహద్వారం నిర్మాణం కొరకు .కీ"శే" కళావతమ్మ/కీ"శే" జగదీశ్వర చారి జ్ఞాపకార్థం జేకె ట్రస్ట్ ద్వారా 25,000 వేల రూపాయలు ఇచ్చారు .

సేవాలాల్ నాయక్ ముద్దుబిడ్డకు అండగా మేముంటాం.

- రాష్ట్ర బీజేపీ యువ మోర్చా గిరిజన అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్

నవతెలంగాణ -బాలానగర్



సేవాలాల్ భక్తుడు రాష్ట్ర గిరిజన నాయకుడు హతమార్చేందుకు కొందరు పోలీస్ అధికారులు రాజకీయ నాయకులు పన్నాగం పట్టారని రాష్ట్ర బీజేపీ యువ మోర్చా గిరిజన అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ అన్నారు.బాలానగర్ మండల కేంద్రంలో సోమవారంస్థానిక విలేకరుల సమావేశంలో అన్నారు. గిరిజన నాయకులు ఆదుకునేందుకు మేము అండగా ఉంటాం జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినట్లు. రాష్ట్ర పోలీస్ అధికారి డిజిపి కూడా కలవనున్నట్లు వివరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసి తొమ్మిది రోజులు గడుస్తున్నప్పటికీ కూడా పట్టించుకోని పోలీస్ శాఖ అధికారులు గతం మాదిరిగానే సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ డ్రైవర్ కు ట్రాప్‌శ్రీనివాస్ నాయక్ హత్యకు పన్నాగం, మహేందర్ తనపై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ ఆరోపణలు చేశారని తెలిపారు. ఢిల్లీలో జాతీయ ఎస్టి కమిషన్ హుస్సేన్ నాయక్ ను కలిసి బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ తో కలిసి ఫిర్యాదు చేసిన సభావట్ శ్రీనివాస్ నాయక్‌గతంలో లారీతో ఢీ కొట్టించగా ప్రాణంతో బయటపడిన శ్రీనివాస్ నాయక్ మహేందర్ తో ప్రాణహాని ఉందంటూ బాలనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీనివాస్ నాయక్ వేడుకోలుగతంలో షాద్‌నగర్ వై జంక్షన్ వద్ద సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పై లారీ తో అటాక్ జరిగిన విషయం విధితమే. ఆ సంఘటనలో శ్రీనివాస్ నాయక్ ప్రాణాలతో బయటపడ్డారు. ఆ సంఘటన జరిగినప్పుడు శ్రీనివాస్ నాయక్ అతడి డ్రైవర్ ను మహేందర్ బాలు డబ్బులు ఆశ చూపి అతడు వెళ్తున్న కారును లారీతో ఢీ కొట్టించారని ఆరోపించారు. కానీ అదృష్టవశాత్తు శ్రీనివాస్ నాయక్ కు ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. ఆ సంఘటన తర్వాత ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు.కానీ వారి వ్యవహారంలో ఏలాంటి మార్పు జరగలేదు. ఆ సంఘటన మరువకముందే మళ్లీ అతడిపై హత్యయత్నం చేయడానికి ఒడిగట్టినట్టు బాలనగర్ పోలీస్ స్టేషన్ లో శ్రీనివాస్ నాయక్ ఫిర్యాదు చేశారు. బాలు మహేందర్ తనపై హత్యాయత్నం చేస్తున్నారని ఆరోపణతో శ్రీనివాస్ నాయక్ బాల నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ...కృష్ణ అనే డ్రైవర్ నాతో పనిచేస్తున్నారు.రోజు మాదిరిగానే కృష్ణ శ్రీనివాస్ నాయక్ కారులో ప్రయాణిస్తున్నారు. కానీ డ్రైవర్ కృష్ణ వ్యవహారంలో శ్రీనివాస్ నాయక్ కు అనుమానం వచ్చినట్లు వెల్లడించారు. ఇద్దరూ కారులో వెళ్తున్న సమయంలో ఎవరికో లైవ్ లోకేషను పంపినట్లు గుర్తించినట్లు తెలిపారు. లైవ్ లోకేషన్ ఎవరికి పంపుతున్నావని గట్టిగా అడగగా మహేందర్ కు పంపుతున్నట్లు వెల్లడించాడు. గత డ్రైవర్ మాదిరిగానే ప్రస్తుత డ్రైవర్ కృష్ణకు కూడా పైసల ఆశ చూపి హత్యాయత్నం చేయడానికి పన్నాగం వేస్తున్నారని అన్నారు. గతంలో కుట్ర చేసినట్లే ఇప్పుడు కూడా బాలు మహేందర్ ఇద్దరు కలిసి నా డ్రైవర్ కృష్ణను కొనుగోలు చేసి నాపై హత్యాయత్నం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై బాలనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఢిల్లీ వెళ్లి జాతీయ ఎస్టి కమిషన్ హుస్సేన్ నాయక్ కు కలిసి వారికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.అదేవిధంగా గిరిజన మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ కు కూడా కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. తనపై కుట్రపూరితంగా జరుగుతున్న హత్యాయత్న ప్రయత్నాన్ని పోలీసులు గుర్తించి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కొరుతున్నారు.విలేకరుల సమావేశంలో మండల బిజెపి అధ్యక్షురాలు లక్ష్మి. విజయ. జిల్లా అధ్యక్షుడు గోవింద నాయక్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
మంగళవారం | ఫిబ్రవరి 4. 2025 | www.navatelangana.com

మహిళా సంఘాల ఎన్నికలు బైలా ప్రకారం నిర్వహించాలి

- అడిషనల్ ఆర్డీవో భాషా నాయక్.



నవతెలంగాణ -ఆత్మకూరు

మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామ ఐక్య సంఘాలు, మండల జిల్లా సమాఖ్య లలో నూతన బైలా ప్రకారం ఎన్నికలు నిర్వహిం చాలని జిల్లా అడిషనల్ డీఆర్డీఓ బాష నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు, అమరచింత మండలాల మహిళా స్వయం సహాయక, గ్రామ సంఘాల మహిళా ప్రతినిధులకు, విఓఏలకు,సిసి లు, ఏపీయం లకు నూతన బైలా అమలు చేసే విధానం పై ఒక రోజు శిక్షణ ఇచ్చారు..ఈ శిక్షణ లో భాగంగా అడిషనల్ డిఆర్డీఓ బాష మాట్లాడుతూ పాత బైలా లో ప్రతినిధుల పదవి కాలం రెండు సంవత్సరాలు మాత్రమే ఉండేదని, నూతన బైలా లో 5 సంవత్సరాలు వరకు పదవి కాలం ఉంటుందని తెలిపారు.ఎన్నికల సమయంలో పోటి నెలకొన్నప్పుడు ఖచ్చితంగా బ్యాలెట్ ద్వారా ఎన్నికల అధికారి చే ఎన్నిక నిర్వహించాలని చెప్పారు. అనంతరం మాక్ పోలింగ్ ద్వారా ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లు రాజశేజర్ రెడ్డి, వెంకట్, శ్రీనివాసులు, సీసీ లు ఆంజనేయులు,తిరుపతమ్మ అన్వార్ పాష, బీసన్న, ఆయా మండలాల విఓఏలు రంగన్న, రవి, పావని, అనురాధ, సమాఖ్య అధ్యక్షులు మహేశ్వరమ్మా, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుడికి ఘన నివాళులు



నవతెలంగాణ -ఆత్మకూర్

సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు దేవ స్వామి మృతి చేందారు. అ సందర్భంగా సీపీఐ(ఎం) అమరచింత మండల కార్యదర్శి జిఎస్ గోపి వేళ్లి దేవ స్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళుఅర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు అజయ్, వెంకటేష్ ,బుచ్చన్న, ఎస్ రాజు, శ్యాంసుందర్ అరుణ్ సేమ్, రవి ,రవి ప్రకాష్, సతీష్ ఎస్ విజయ్ రవి ప్రకాష్ పాండు రవి సంతోష్ ఉన్నారు.

గ్రామాలలో వైద్య పరీక్షలు



నవతెలంగాణ వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని పెద్ద మార్ గ్రామాల్లో వీపనగండ్ల ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి 30 సంవత్సరాలు వయసు పైబడిన వారందరికీ మధుమేహ పరీక్షలను సిబ్బంది నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు గ్రామాలలో మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో రక్తన మూలాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హామీలు అమలు చేయలేక అరుపులు

- బిజెపి మండల అధ్యక్షులు వంగూరు రామకృష్ణ రెడ్డి



నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ కేంద్రంపై అరవడానికి సిద్ధపడటం హాస్యాస్పదంగా ఉందని బిజెపి మండలఅధ్యక్షులు రామకృష్ణ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి నిర్మలా సీతారామన్,ఎంపి డికె అరుణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.ఆర్థిక వ్యవస్థ ప్రతి రంగంలో కూడా అభివృద్ధి వైపు దూసుకుపోవడానికి శాఖ పరంగా వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బిట్ల రాజశేఖర్ యాదవ్,నాయకులు కృష్ణ యాదవ్,హరీష్, అమర్నాథ్, హెూటల్ శ్రీను, తిరుమలయ్యపల్లి కుర్మన్న, శ్రీనివాసులు, రాము, భాస్కర్,భీమన్నకురువ విష్ణు, కురువ శ్రీను,వెంకటేశ ఆనందు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలపై అవగాహన



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిది లోని తిప్పడం పల్లి గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ బుచ్చన్న యాదవ్ గ్రామ పెద్దలు, యువ కుల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్ వారి సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ.. సిసి కెమెరా వల్ల ప్రజల భద్రత మెరుగుపడుతుందని దొంగతనాలను అరికట్టడానికి, గుర్తు లేని వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశించిన ఆచూకీ కనుక్కోవడానికి, వాహనాల ప్రమాదాల లో ప్రమాదానికి కారణమైన వాహనాన్ని కనిపెట్టుటకు సీసీ కెమెరాలు తోడ్పడతాయన్నారు.ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు వల్ల ప్రజల రక్షణ వ్యక్తిగత ఆసుల రక్షణ ప్రభుత్వ ఆస్తుల రక్షణ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామంలో 10 కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావడం జరిగింది. అందుకు గ్రామస్తులు 30 వేల రూపాయలు నగదు అప్పుడే అందించామని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు హరినాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, అశోక్ సింగ్, రాజు ,పోలీస్ సిబ్బంది బాలరాజు, రమేష్, ఇమామ్ పాల్గొన్నారు.

పాత బస్టాండ్ రీ ఓపెన్ త్వరగా చేయాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

నవ తెలంగాణ వనపర్తి

జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ను రీ ఓపెన్ చేయాలని కోరుతూ ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్ కు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ పాత బస్టాండు రీఓపెన్ చేయడానికి తొమ్మిది లక్షల 60 వేలు వచ్చి చాలా కాలం అవుతుందన్నారు. కానీ పనులు ముందుకు సాగడం లేదని, మీరు స్వయంగా విలేకరులకు ప్రెస్ మీట్ పెట్టి త్వరగా చేస్తానని చెప్పారు. మరి ఎందుకు ఆలస్యం అవుతుందని ప్రశ్నించిగా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు అన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నందున తొందరగా పనులు పూర్తి చేయాలని, అందుబాటులోకి తేవాలని డిఎం ద్వారా ఆర్ యం ను కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, గిరిజన విద్యార్థి రాష్ట్ర నాయకులు శివ నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, బీసీ సంఘం నాయకులు యాదయ్య, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గోవిందు, యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి:కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి



ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల కోసమే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్



నవ తెలంగాణ- పాన్‌గల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ల కోసమేనని సీపీఐ(ఎం) నాయకులు జి వెంకటయ్య కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ అన్నారు. పానగల్ మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025- 2026 బడ్జెట్ దళిత గిరిజనులు బడయిన వర్గాలకు చేకూరి బడ్జెట్ కాదని, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెటును వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ ,మల్లేష్, నిరంజన్ ,కమలాకర్, బాలకిషన్ ,బిచ్చయ్య ,రాములు భాస్కర్ గౌడ్ ,బాలకృష్ణ వేణు, లింగయ్య ,ఆర్ కృష్ణయ్య ,ఎం వెంకటయ్య, నీలం బాలు , అగందుడు, తదితరులు పాల్గొన్నారు

బడ్జెట్ లో గిరిజనులకు మొండి చేయి

బడ్జెట్లో డిజైనర్ కు మొండి చేయి చూపిందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాలయ్య నాయక్ అన్నారు.మండల కేంద్రంలో పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం బాలయ్య నాయక్ మాట్లాడుతూ వికాస్ భారత్ అంటూ ప్రచారాన్ని కుదరగొట్టిన కేంద్ర ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టేందుకు బడ్జెట్లో కేటాయింపులు జరగలేదన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబునాయక్ ,రవి నాయక్ ,హనుమంతు, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

నూతన అపోలో ఫార్మసీని ప్రారంభం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొట్టు శ్రీను కుమారులు ఏర్పాటుచేసిన నూతన ఆపోలో ఫార్మసి మెడికల్ షాప్ ను సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి డాక్టర్ జిల్లేల ఆదిత్య పాల్గొని వారికి హర్థిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ -ఆత్మకూర్.



బడ్జెట్‌లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు, గౌరవ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశానుసారం కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ మన మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ర్యాలీగా వెళ్లి గాంధీచౌక్ లో కేంద్ర వైఖరికి నిరసనగా ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దగ్గం చేశారు. నాయకులు మాట్లాడుతూ దేశమంటే మట్టి బీహార్ కాదోయ్, దేశమంటే తెలంగాణ అని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం, రాష్ట్ర పట్ల కేంద్ర ప్రభుత్వం కుట్రపూరిత వివక్షత చూపుతుంది నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పరమేష్, నల్గొండ శ్రీనివాసులు, రహమ తుల్లా, తులసిరాజు యాదవ్ పాల్గొన్నారు.

పెబ్బేరు : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు మన శాసనసభ్యులు తుడి మేఘరెడ్డి పిలుపు మేరకు పెబ్బేరు లో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర బడ్జెట్ తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్ష వైకరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేస్తూ బిజెపి ప్రభుత్వ దృష్టి బొమ్మ దగ్ధం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదని ఏపీలో పోలవరం నిర్మాణనికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్?లో మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు.ఆంధ్రాకు మాత్రం అన్ని విధాలుగా నిధులు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు బిజెపికి చెందిన 8మంది ఎమ్మెల్యేలు,8 మంది ఎంపీ లను గెలిపిస్తే రాష్ట్రానికి కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందన్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలంగాణ అభివృద్ధి పట్టదా అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గంధం రాజశేఖర్, భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అక్కమ్మ, బి రాములు యాదవ్, యుగంధర్ రెడ్డి ,మండల యూత్ అధ్యక్షుడు రాజేష్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, మోతే రాములు ,వీరస్వామి ,అయ్యవారిపల్లి వేణు రాజ గౌడు ,బాలగౌడు భగవంతు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



నవతెలంగాణ వనపర్తి

1-19 ఏళ్ళ వయసున్న పిల్లల్లో అనారోగ్యానికి, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలోనే విద్యార్థులకు ఈ మాత్రలు తినిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ టాబ్లెట్ వేసుకోవడంలో ఏ ఒక్క విద్యార్థి దూరం కాకూడదని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఇతర శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ వెల్లడి

నవతెలంగాణ- వనపర్తి



జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యల పరిష్కారా నికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందు బాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

సీనియర్ మేట్లకు వేతనాలను అమలు చేయాలి

- సీనియర్ మేట్ల జిల్లా కమిటీ అధ్యక్షులు శ్రీనువాస్ నాయక్

నవతెలంగాణ- వనపర్తి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద వనపర్తి జిల్లాలో నూతనంగా ఏర్పడిన కొత్త గ్రామ పంచాయతీలో ఆరేడు సంవత్సరాల నుంచి వ్యవసాయ కూలీలకు ఆయా గ్రామాల్లో చదువుకున్న నిరుద్యోగులు సీనియర్ మేట్లుగా పనిచేస్తున్నారని, వారికి వేతనాలను చెల్లించాలని, గుర్తింపును ఇవ్వాలని సీనియర్ మేట్ల జిల్లా కమిటీ అధ్యక్షులు శ్రీనువాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త గ్రామ పంచాయతీలో పని చేయిస్తున్న సీనియర్ మేట్లకు నాటి నుంచి నేటి వరకు వేతనము లేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా గుర్తింపు లేదన్నారు. వీరికి కనీస వసతులు కూడా కల్పించడం లేదన్నారు. కూలితో పాటుగా వందరోజుల మస్టరు ఇస్తారు తప్ప, గుర్తింపు కూడా లేదన్నారు. పనులు మాత్రం సంవత్సరం పొడవునా కూలీలకు పనులు కల్పించాలన్నారు. ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సీనియర్ మేట్లకు సపరేటు మస్టర్ కాపీ ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్తించి నెల సరి వేతనం ఇవ్వాలన్నారు. సెల్ఫోన్ రీఛార్జి లు ప్రభుత్వమే భరించి అమలు పరచాలని తదితర డిమాండ్లతో వనపర్తి డిఆర్‌డిఏపిడి ఉమాదేవికి సీనియర్ మేట్ల వనపర్తి జిల్లా కమిటీ అధ్యక్షులు శ్రీనువాస్ నాయక్, ప్రధాన కార్యదర్శి మమత, ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్ ,కోశాధికారి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు, సక్రు నాయక్ ,నరేష్, మాసం బాబా, జిల్లా కమిటీ సభ్యులు వినతి పత్రం ఇచ్చారు.

మిషన్ మధుమేహ (షుగర్) పరీక్షలు

నవతెలంగాణ పెబ్బేరు

షుగర్ వ్యాధిగ్రస్తులకు మిషన్ మధుమేహ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రవళిక తెలిపారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో 30 సంవత్సరముల పైబడిన వారందరికీ మధుమేహ (షుగర్) పరీక్షలు నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లే శ్రీనివాసులు ఆదేశాలతో సోమవారం ఉచిత మధుమేహ షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సోమవారం నుండి నుండి ఫిబ్రవరి 28వ తారీకు వరకు ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక డాక్టర్ లలితా కావ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మేనేజర్ గణేష్ బాబు, హెల్త్ సూపర్వైజర్స్ పార్వతమ్మ, లీలమ్మ, స్వరూప, హెల్త్ అసిస్టెంట్ లు రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సూగూరులో : మండలంలోని సూగూరు గ్రామంలో మిషన్ మధుమేహ సుగర్ పరీక్షల కేంద్రాన్ని ఏఎన్ఎం అనురాధ ప్రారంభించారు.కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

10న చలో ఢిల్లీ : ఎన్‌పిఆర్‌డి

నవతెలంగాణ వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 300నుంచి 5000 వరకు పెంచాలని, వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఎన్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షులు ప్రభుస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ వాటా 300 రూపాయల నుంచి 5000 రూపాయలకు పెంచాలని పెరిగిన ధరలకు అనుగుణంగా పెరుగుదల సూచికి పెన్షన్ అనుసంధానం చేయాలన్నారు.2016 ఆర్‌పిడి చట్టంతో పాటు చట్టాలను పటిష్టంగా అమలు చేసి, 201 6 ఆర్పిడి చట్టం చీఫ్ కమిషనర్ గా, ట్రస్ట్ చైర్మన్ లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 15 నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లాలోని వికలాంగుల అందరూ తరలిరావాలని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

నవతెలంగాణ - మదనాపురం

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ అన్నారు. మదనాపురం మండలంలోని తిరుమలయ్యపల్లి గ్రామంలో సోమవారం నాలుగు లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులను గ్రామస్తులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు.గ్రామాలతో పాటు ప్రజల అభివృద్ధి కోసం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తోడ్పాటునందిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు,మండల నాయకులు కారెడ్డి రవీందర్ రెడ్డి,రామకృష్ణ,మహేష్ కుమార్,రాములు,శేషన్న,రాజు గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

వేల గొంతులతో లక్ష డప్పులు మోగిద్దాం

నవతెలంగాణ- మదనపురం

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎనుముల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.మదనాపురం మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తాలో గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు.సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పును అమలు చేస్తామన్నా తెలంగాణ ప్రభుత్వం నేటికీ అమలు చేయకుండా నిర్లక్షం వహిస్తుం దన్నారు .ఫిబ్రవరి 7వ తేదీన మాదిగల సంస్కృతి ప్రదర్శన నిర్వహిస్తామని, అప్పటిలోగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేసి మాదిగల యొక్క మద్దతు పొందాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాసన్న, శ్రీనివాసులు,నాగేంద్రం, జగదీష్, రవి, శివరాం, పరుశురాం, మహేష్, చందు,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఫిబ్రవరి 4, 2025 | www.navatelangana.com

అంబేద్కర్ నూతన యువజన సంఘం ఎన్నిక..

నవతెలంగాణ - వంగూరు



ఎన్నో సంవత్సరాల నుండి ఉన్నటువంటి అంబేద్కర్ యువజన సంఘం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతనంగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని సోమవారం నూతన అధ్యక్షునిగా కొన్నింటి గణేష్ ప్రధాన కార్యదర్శి నాయిని అశోక్ కోశాధికారిగా శ్రీశైలం కోశ ఉపాధ్యక్షులు సాయిబాబు శ్రీశైలం ప్రచార కార్యదర్శి శివకుమార్ భూషణ్ ముఖ్య సలహాదారులు శివ రాములు రామస్వామి బుచ్చి రాములు కోటయ్య రమేష్ గౌరవ అధ్యక్షులు కృష్ణ శివకుమార్ రమేష్ మహేష్ పరమేష్ సైదులు మరో 100 మంది మద్దతుతో ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. అధ్యక్షులు కొన్నింటి గణేష్ మాట్లాడుతూ ఇంతకుముందు అంబేద్కర్ సంఘం అధ్యక్షులకు దీటుగా ముందుండి సంఘానికి లోబడి న్యాయం చేస్తానని తెలిపారు.

లక్ష డబ్బులు.. వెయ్యి గొంతులు
కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ లక్ష డబ్బులు... వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ముఖ్య సాయన్న మాదిగ పిలుపు నిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉద్యోగుల ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి పాలమూరు చౌరస్తా వరకు డప్పులతో కదం తొక్కారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్ శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు బాలి నరేష్ శేఖర్ రెడ్డి, బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్ గోపాల్, మద్దతు పలికి సంఘీభావం ప్రకటించారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వీరస్వామి మాదిగ ముప్పిడి కృష్ణ రామరాజు చిన్న శేఖర్ డొక్కా లింగం, దున్న సురేష్, కిషోర్, దున్న భాస్కర్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన పేరుతో
మరొకసారి బీసీలను మోసం చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ - కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పేరుతో మరోసారి బీసీలను మోసం చేసిందని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు పేరు రాజేందర్ ఆరోపించారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం బీసీల కోసమే కులగణన చేస్తామని చెప్పి దాని సమగ్ర కుల గణన గా మార్చి ఇష్టం ఉంటే కులం చెప్పండి లేదంటే లేదు అని ఇష్టం పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాబట్టి బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ముఖ్యమంత్రి గారు వెంటనే సర్వే చర్యలు తీసుకొని గత ప్రభుత్వం చేసిన సమగ్ర సర్వే మరియు ఈ సర్వే ని బేరీజు వేస్తూ సమగ్రంగా రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

వైభవంగా ఆనందగిరి లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ - బిజినేపల్లి

మండల కేంద్రంలోని ఆనందగిరి కొండ వెలిసిన లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం సోమవారం వైభవంగా జరిగింది. ఆనందగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పురాతన ఆనందగిరి లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలోని ఉత్సవమూర్తులను బిజినేపల్లి గ్రామానికి చెందిన సుల్తాన్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కళ్యాణోత్సవంలో ఎంపీవో నరసింహులు, మిషన్ భగీరథ ఏఈ దిన్న మధిలేటి, పంచాయతీ సిబ్బంది శ్రీశైలం, జక్కుల్, రాము, గ్రామస్థులు ఆల్లోజీ, జియాజీ, శేఖర్, శ్రీకాంత్ శర్మ తదితరులు ఉన్నారు.

అనుమానస్పదంగా మహిళా మృతి

నవతెలంగాణ - బిజినేపల్లి

తాగుడుకు బానిస మారిన కొడుకును తాగుడు మాని బుద్ధి పని చేసుకోమని తల్లి మందలించడంతో తాగిన మైకంలో తల్లి యాదమ్మ (55)ను హతమార్చిన ఘటన చోటు చేసుకుంది. సోమవారం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని మహదేవునిపేట గ్రామానికి చెందిన మృతురాలు యాదమ్మకు భర్త ఉత్తయ్య. ఇద్దరు కుమారులు భద్రుడు, పరమేష్ ఉన్నారు. చిన్న కొడుకు పరమేష్ హైదరాబాద్లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పెద్ద కొడుకు భద్రుడు గ్రామంలో ఉంటూ ...

సాగర గర్జనను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ - బిజినేపల్లి

ఈనెల 16న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సాగర గర్జన మహాసభను సగర, ఉప్పర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సాగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను సాగర్, మండల అధ్యక్షుడు దేశిట్టి రాజేష్ సాగర్ లు కోరారు. మండల కేంద్రంలోని ఆయ్యప్ప స్వామి ఆలయ సమీపంలో సోమవారం మండల సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆసంఘం మండల మహిళ అధ్యక్షురాలు శిరీష, మండల నాయకులు చిన్నయ్య, రాకేష్, కోశాధికారి సంతోష్, కార్యదర్శి ఆదినారాయణ, రాజన్న, సత్యశీల సాగర్, శ్రీను, భాగ్యమ్మ, వెంకటయ్య, తిరుపతయ్య, మాదవ తదితరులు ఉన్నారు.

10వ వార్డుల సమస్యలు పరిష్కరిస్తాం..!

నవతెలంగాణ - కల్వకుర్తి



మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ అన్నారు. పదవ వార్డులోని టీఎన్జీవోస్, శాంతినగర్ తదితర కాలనీలో స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆయన పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. అనంతరం మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో దాదాపు 30 కోట్ల ప్రత్యేక నిధులతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టడానికి నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పార్టీ నాయకులు నాని యాదవ్, దామోదర్ రెడ్డి, పురుషోత్తం, శివ పవన్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..

నవతెలంగాణ - ఊరుకొండ



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కెసిఆర్ పిలుపుమేరకు తన ఎమ్మెల్యే పదవిని తృణప్రాయంగా భావించి తొలి రాజీనామా చేసిన ప్రజా ఉద్యమ నాయకుడు మాజీ మంత్రి వర్యులు, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు. జనహృదయనేత చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా ఊర్కొండపేట పట్టణ ఆంజనేయస్వామి దేవాలయంలో లక్ష్మారెడ్డి పేరు మీద అర్చన అభిషేకం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఊర్కొండ బస్టాండ్ దగ్గర లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. జడ్చర్లలోని ప్రేమ్ రంగా గార్డెన్ లో జరిగే రక్తదాన శిబిరానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లక్ష్మన్న అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా , జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలో సమీక్ష జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అమరేందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి, డిఎంహెచ్ ఓ, డిఇఒ, డి డబ్ల్యు ఓ డి ఎస్ వో, సంబంధిత శాఖ, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆహార భద్రత, ఆహారానికి సంబంధించిన నియమనిబంధనలను, ఆహార భద్రత చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, అలాగే వ్యాపారాల్లో నాణ్యత నియమాలను అమలు చేయడం, ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార తయారీ మరియు విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఈ తనిఖీల లో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత మరియు భద్రతను పరిశీలించాలని ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఆహార భద్రత గురించి ప్రజలకు మరియు ఆహార వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. కేజీబీవీలు, ప్రాథమిక, ఉన్నత ,గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహార పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలతో తయారుచేసి విద్యార్థులకు అందించాలని తప్పనిసరిగా ఉపాధ్యాయులు భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించాలని, విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయంపై నిరంతరం పాఠశాలలపై పర్యవేక్షణ జరగాలని డీఈఓకు వివరించారు. అంగన్వాడీలో అందించే పోష్టికాహారం గర్భిణులకు అందించే పాలు గుడ్డు తదితర ఆహార పదార్థాలు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఉండాలని , ఆహార వస్తువుల నాణ్యతను కాల పరిమితిని పరిశీలన చేసే విద్యార్థులకు బాలింతలకు గర్భిణీలకు అందించాలని డిడబ్ల్యు అధికారికి సూచించారు. జిల్లాలో ఆహార వ్యాపారం చేసే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారా, లేదా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారిని ఆదేశిస్తూ, కల్తీ ఆహారం ఎలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడానికి సరైన ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారి మరియు డీఎంహెచ్వో సమన్వయంతో, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో మున్సిపల్ కార్పొరేషన్లలో విక్రయించే ఆహార పదార్థాలు సరైన ఆహార భద్రత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

కార్పొరేట్ బడా బాబుల కోసమే బడ్జెట్ : సీపీఐ(ఎం)





నవతెలంగాణ - బల్మూరు

పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా బడుగు బలహీన వర్గాలు దళిత గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ ఆరోపించారు.బల్మూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు అన్వర్ ,రాజు, శివ, రాజిరెడ్డి , వెంకటయ్య తదితరులు ఉన్నారు.

కోడేరు : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 8వ సారి ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ గ్రామీణ పేదలకు వ్యతిరేకమైనదని సీపీఎం కోడేరు మండల కార్యదర్శి పి నరసింహ ఆరోపించారు.సోమవారం ఉదయం కోడేరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కు వ్యతిరేకంగా బస్టాండు కూడలిలో నిరసన చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కోడేరు మండల కమిటీ సభ్యులు పి రవి, కాశం వెంకటయ్య, మండల నాయకులు వి. రవి, ఎన్.నరసింహ, మాజీ ఉప సర్పంచ్ కాశం లక్ష్మయ్య, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్, గ్రామ నాయకులు పొల్సాని శ్రీశైలం, రామేశ్వర్, గ్రామ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని (గంధాలయ కార్యాలయంలో) సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇద్దరు బిజెపి మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారు. రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ మండల నాయకులుఎస్ హనుమంతు, శ్రీనివాసులు, తిమ్మస్వామి, గోవిందమ్మ, వెంకటమ్మ, పెంటయ్య, బక్కన్న, లక్ష్మయ్య, రాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) వంగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బ్యాంక్ చౌరస్తాయందు నిరసన చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు, వంగూరు మండల కార్యదర్శి బి బాలస్వామి, సిఐటియు మండల కార్యదర్శి బి శివరాములు , ఏ రమేష్ ,శివ ,మహేష్ ,నిరంజన్, బాలయ్య సిపిఎం నాయకులు గువ్వ చంద్రయ్య, మన్నె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల :తెలంగాణా కు నేటి బడ్జెట్ కార్పొరేట్ లకు వరాలు పేదలకు భారాలు మోపిన కేంద్ర బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా ఉప్పునుంతల మండల కేంద్రం పోచమ్మ చౌరస్తాలో సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్లకార్డులు లతో నిరసన కార్యక్రమం చేశారు. సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు, నాయకులు ఎం. తిరుపతయ్య ప్రజా కార్మిక సంఘం నాయకులు అర్జునయ్య, బొజ్జయ్య,వెంకటయ్య, రింజాలు పాల్గొన్నారు.

"విద్యారంగాన్ని పటిష్టం చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే!!

- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.జంగయ్య.
- విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు

నవతెలంగాణ - కొల్లాపూర్‌రూరల్

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం కొల్లాపూర్ డివిజన్ కేంద్రంలో "టిఎస్ యుటిఎఫ్" సీనియర్ నాయకులు బి. నారాయణ, కుర్నూల్ అలీ అధ్యక్ష తన డివిజన్ లోని అన్ని మండలాల ఉపాధ్యాయులకు సర్వసులు,విద్యా విషయక అంశాలపై నిర్వహించిన అధ్యయన, అవగాహన తరగతులలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.జంగయ్య ప్రసంగిస్తూ.. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు మరియు నియామకాలు జరిగి కొంతవరకు సమస్యల తీవ్రత కొంత తీసివేసినప్పటికీ ముఖ్యం పర్యవేక్షణ అధికారులైన 33 డిఈవో, 119 డిప్యూటీ ఈవో మరియు ఎంఈవో ల పోస్టులను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్న ప్రభుత్వం ఆచరణ పూర్వకంగా ఇటీవల గురుకులాల్లో పెంచిన మెస్ చార్జీల వలెనే ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజనం పథకం చార్జీలను నిత్యావసరాలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యం.శ్రీధర్ శర్మ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.శంకర్, రాష్ట్ర కుటుంబ సంక్షేమ నిధి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ వి.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.తిరుపతయ్య, ఉపాధ్యక్షురాలు యం.రమాదేవి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. లలితా బాయి, జిల్లా కార్యదర్శులు కె.శంకర్, ఎన్.చంద్రశేఖర్, పి.మహేష్ బాబు, ఆర్.లక్ష్మణ్, కె.లింగమయ్య వివిధ మండలాల నాయకులు శంకర్, వేణు మాధవ్, యం.కురుమయ్య, రాజేష్, మల్లయ్య గౌస్ పాషా, మహేశ్, క్రాంతి, కురుమయ్య, బాల్ రాం, మోహన్ లాల్, నర్సింహ్మ అన్ని మండలాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

- కల్వకుర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున

నవతెలంగాణ - కల్వకుర్తి

చదువుతోపాటు క్రీడలలో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని సీఐ నాగార్జున అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీలల్లో హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ లో గల ప్రభుత్వ అథ్లెటిక్స్ సింథటిక్ స్టేడియంలో జరిగే 11వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో ఈ రోజు కల్వకుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ కార్యక్రమానికి 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి యూత్, (అండర్ -18 బాలుర బాలికలు) మరియు (అండర్-14,16,18,20 సం,,ల బాలుర %ల బాలికలు) (క్రాస్ , జంప్స్ మరియు 400 మీటర్ల విభాగాలలో నిర్వహించిన ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలకి జిల్లా నలుమూలల నుంచి దాదాపు 250 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారని, వీరందరిలో నుంచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 25 మంది క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు స్వాములు తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ ఎంపికల ప్రారంభోత్సవ సిఐ నాగార్జున మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని క్రీడల ద్వారా క్రమశిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.అథ్లెటిక్స్ ఎంపికల అనంతరం అథ్లెటిక్స్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు స్పెషల్ గెస్ట్ లిస్ట్ తహసీల్దార్ ఎండి ఇబ్రహీం గారు తన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను పథకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ పరశురాం, అంజయ్య,అధ్యక్షులు అనంద్, కృష్ణ శ్రీనివాసులు , పోలె జంగయ్య ,జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ ప్రహ్లాద్,బాలయ్య , చంద్రశేఖర్, ,జగన్ , పూర్ణ చంద్, శ్రీశైలం రవికుమార్, జక్కా రాజేందర్ , రాజు క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడే కల్వకోల్ గ్రామంలో రథోత్సవం.

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో నేడు నాలుగో తేదీ మంగళవారం రథసప్తమి పండుగ సందర్భంగా గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం జరుపుతున్నట్లు ఆలయ అర్చకులు వీర రాఘవాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రథోత్సవానికి గ్రామ మరియు చుట్టుపక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కార్మాయల మండలోని జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 2006- 2007సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాల సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నట్లు సాతాని శ్రీనివాసులు తెలిపారు. 18 సంవత్సరాల తర్వాత ఎవరెవ్వరు ఎక్కడెక్కడ ఉన్నారో కలుసుకోవడంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాతరప్పుడు మానుంచి దూరమైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆత్మనివాళులు అర్పించి, తమతో పాటు చదువుకున్న నలుగురు మరణించడం తమకెంతో బాధను కలిగించిందని అందుకోసం వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు గోపాల్ గౌడ్, సుధాకర్ రెడ్డి, బిచ్చిరెడ్డి, ఎండి హారున్, మాధవ రెడ్డి , శేఖర్, నిర్మల మేడంకు శాలువాలు కప్పి సన్మానించి దం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లేష్, శ్రీను, జావిద్, నరేష్, పరుషరాం, విజయ్, బాలరాజు, సోజీ, శ్రీశైలం, బాలరాజు, శివుడు , మల్లయ్య, శివ, నరేష్, రఫీ, శ్రావణ్, పర్వీన్, కళావతి, రాధిక,యాదమ్మ, కృష్ణవేణి, పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - బిజినేపల్లి

మండలంలోని లట్టుపల్లి గ్రామంలో మరి గట్టు ఉత్తయ చనిపోయారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ చంద్రయ్య గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం 5000 రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో శివయ్య ,బాలయ్య, ఆనిమిని లక్ష్మయ్య, పిట్టల చెన్నయ్య పాల్గొన్నారు.

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన బుక్యా తుకారాం అనారోగ్యంతో మృతి చెందారు. జరిగింది. మృతుని కుటుంబాన్ని గ్రామ విజయ డైరీ చైర్మన్, బీ ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మెండె కొండల్ యాదవ్ తక్షణ ఆర్థిక సహాయంగా . 3 అందించారు. ఈ కార్యక్రమంలో బాల లక్ష్మయ్య, లోకేగా తిరుపతయ్య, బర్మం గణేష్, వెంకటయ్య, శ్యాం మహేష్, రాజు, వెంకటేష్ , శ్రీశైలం, భరత్, కృష్ణయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునః ప్రతిష్ట

నవతెలంగాణ - బిజినేపల్లి

బాదామి చాళుక్యులు, కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో ఏదాది క్రితం పున నిర్మాణం చేపట్టి ఆలయ పునఃప్రతిష్ఠ, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఈనెల 5 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు టిక్కిరెడ్డి నందకిశోర్ రెడ్డి తెలిపారు. మండలంలోని నంది వడ్డెమాన్లోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రిదండి అహోబిల సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి ప్రత్యేక్ష పర్యవేక్షణలో పాంచరాత్రవిష్ణుమోక్ష శాస్త్రం ప్రకారం ఈనెల 10న గ్రామస్థుల సహకారంతో వేలాది భక్తుల సమక్షంలో స్వామి వారి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

నూతన హోటల్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ - కోడేరు

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ కరీం (బాబు) మరియు దూరెడ్డి సురేందర్ రెడ్డి (శివస్వామి) రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సొప్పరి పెద్ద బాలపీరు ఆహ్వానం మేరకు హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరై వరలక్ష్మి ప్రతంలో పాల్గొని హోటల్ యజమానులు అయిన శ్రీ సొప్పరి శివమ్మ సొప్పరి పెద్ద బాలపీరు దంపతులను అభినందించారు.

లక్షల డప్పులు...వేల గొంతులు

కోడేరు : మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) ఆధ్వర్యంలో.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ తెలంగాణ ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ చేయాలని ఈనెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ ఎల్బీ నగర్ నుండి పెద్ద అంబేద్కర్ వరకు జరుగు లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు శీలం ఆగ్ర స్వామి, మాజీ ఎమ్మార్పీఎస్ కోడేరు మండల అధ్యక్షుడు జోగు నాగ శేషయ్య, యాప చెన్న రాములు, ఆది సోమనాథ్, ఆది కొమ్ము దానయ్య, మిద్దె రాముకృష్ణయ్య ఆది శరత్ బాబు, మిద్దె నాగేష్, పసుపుల రమేష్, జనంపల్లి నాగేంద్రం, నాగులపల్లి రవీందర్, భాస్కర్, బావాయిపల్లి మహన్న, తుర్కదిన్నె ఆశోక్, లిటిల్ సోల్జర్స్ యూత్ నాయకులు లక్ష్మీకాంత్, ఆది కొమ్ము ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : మాదిగలు మరో సారి మోసపోకుండ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కు సిద్ధం కండి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం విజయ్. తాడూరు మండల కేంద్రం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం బంగారయ్య అధ్యక్షతన జరిగింది.ఈ అవార్డు తాడూరు పద్మ శ్రీ గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాన్యులు మంద కృష్ణ మాదిగ గారి పిలుపును అందుకొని మాదిగలు,మాదిగ ఉప కులాలు ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న జరిగే భలో హైదరాబాద్ లక్ష డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శన హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ నుండి పెద్ద అంబేద్కర్ వరకు జరిగే మహా ప్రదర్శనకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంగారోల్ల నిరంజన్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గడ్డం హనుమంతు,గ్రామ అధ్యక్షులు పాపగళ్ళ పరుశురాం,ఎర్రోళ్ల రాందాస్, గడ్డం రాకేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

7న చలో హైదరాబాదు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఎస్సీ వర్గీకరణ కోసం హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి మండలంలోని మాదిగలు అధిక సంఖ్యలో తరలి రావాలని దళిత నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి తిమ్మాజీపేట నేరెళ్లపల్లి తదితర గ్రామాలలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. మండల కేంద్రంలో దళిత సంఘం జిల్లా నాయకులు మండల నాయకులు ప్రధాన రహదారి పైన అంబేద్కర్ విగ్రహం దగ్గర వాల్ పోస్టర్ చేసి మాట్లాడారు. మందకృష్ణ నాయకత్వంలో 33 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం జరుగుతుందని మాదిగలకు న్యాయమైన పోరాటమని సుప్రీంకోర్టు వర్గీకరణ చేయాలని తీర్పు ఇచ్చిందని అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి మాదిగలు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం జిల్లా నాయకులు జోగు ప్రదీప్ దాసు గౌని రాజు కొమ్మ మన్యం సురేందర్ దాసం బాలరాజ్ కొత్త వెంకటేష్ కాళ్ల రాజు తదితరులు ఉన్నారు.

తాడూరు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు వెయ్యి గొంతుకల గోడపత్రికలు తాడూర్ మండల ఎస్సై గురు స్వామి సోమవారం గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు, సీనియర్ జర్నలిస్టు గడ్డం బంగారయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎంఆర్పిఎస్ ఉద్యమ ఫలితం అంతిమ దశకు చేరిన సందర్భంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్షల డప్పులు వెయ్యి గొంతుకల సాంస్కృతి కార్యక్రమాన్ని మండలంలో ఉన్న మాదిగ మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గడ్డం మష్యన్న నిరంజన్ గడ్డం విజయ్ ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం ఆంజనేయులు గ్రామ కమిటీ అధ్యక్షులు పాపగల పరశురాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు



పెద్దకొత్తపల్లి : కవి, గాయకుడు, రచయిత ఎరుపుపల్లి కాశన్న, ఎస్సీ వర్గీకరణ కు, పార్టీలకు, రాజకీయాలకు, కులాలకు అతీతంగా ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కవి గాయకుడు రచయిత మాదిగ జాతి ముద్దుబిడ్డ ఎరుపుపల్లి కాశన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కరపత్రాలను పలు సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, బేడ బుడగ జంగాల రాష్ట్ర నిరీకొండ కృష్ణయ్య, దండోరా ఉమ్మడి జిల్లా కన్వీనర్ కల్వారి రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజుపౌల్, తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహరాజ్, పెద్దకొత్తపల్లి మండల డప్పు కళాకారుల సంఘం అధ్యక్షుడు పరశురాం, ప్రధాన కార్యదర్శి కదిరిపాటి నరసింహ, పెద్ద కొత్తపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఏ.రాములు, ఉపాధ్యక్షులు బుసిరెడ్ల రాములు, గౌరవ అధ్యక్షులు బి చంద్రయ్య, ఎం స్వామి, సత్యనారాయణ,నాయకులు,బక్కయ్య, శేఖర్, కుర బాల్ చంద్రయ్య, పెద్దకారపాముల గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సాతాని శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చరణ్ నాగరాజు,ఈ నరసింహ, మధు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : ఈనెల 7 న హైదరాబాదులో జరుగు లక్ష డప్పుల వెయ్యి గొంతుకలకుతో ఏర్పాటు చేసే మహాసభను విజయవంతం చేయాలని సోమవారం అన్నారం గ్రామం తో పాటు వివిధ గ్రామాల నుండి బయలుదేరడానికి అన్ని తరగతుల వారు వెళ్ళనున్నారు అని వివిధ గ్రామంలో విడుదల చేయడం జరిగిందని లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరశురాములు చెన్నయ్య కుమార్ మధు రమేష్ బాలనాగయ్య బాలస్వామి వెంకటయ్య రాజు తదితరులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్





నవ తెలంగాణ - నారాయణపేట

నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా జిల్లాలోని వివిధ శాఖల అధికా రులందరూ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని 1,57,650 మంది పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేశా మని, ఒకటి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, రెండు చెంచాల మధ్య పొడి చేసి శుభ్రమైన నీటిలో కలిపి తాగించాలని చెప్పారు. రెండు నుంచి మూడు సంవత్స రాల పిల్లలకు మాత్రలు రెండు చెంచాల మధ్య తాగించాలని తెలిపారు. మూడు నుంచి 19 సంవత్సరాల వారికి మాత్రను చప్పరించి నమిలి మింగాలని సూచించారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావం జరగదని పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత శుభ్రంగా చేతులు కడుక్కోవాలని, గోళ్లను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ డాక్టర్ జై. చంద్ర మోహన్ డాక్టర్ రాఘవేందర్ మల్లికార్జున్ ఐఎంఏ ప్రెసిడెంట్ గోవిందరాజు, అంజయ్య జయ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలపై సమీక్ష..

నారాయణపేట జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ కాల్‌లో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ భవనం వైద్య కళాశాల టీచింగ్, హాస్పిటల్ ప్రొక్యూర్మెంట్, ఎక్విప్మెంట్, ఫర్నిచర్ తదితర పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాం కిషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ







నారాయణపేట :

జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై సోమవారం వచ్చిన 5 ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించాల్సిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సీ ఐ, ఎస్ ఐ లకు సూచించారు. రెండు ఫిర్యాదులు కుటుంబ గొడవలకు సంబంధించినవి, 3 ఫిర్యాదులు భూ-తగాదాలకు సంబంధించినవి అని తెలిపారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఎలాంటి ఆవేశాలకు లోను కారదని ఫిర్యాదు దారులకు సూచించారు. బాధితులు తీసుకు వచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలుపెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

పదోన్నతి బాధ్యత పెంచుతుంది : ఎస్పీ

హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన కానిస్టేబుల్స్ పీసీ.2835 పీ.శ్రీనివాసులు, పీసీ 2804, పీ.సురేందర్ గౌడ్‌లు సోమవారం ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ పదోన్నతి పొందిన వారికి హెడ్ కానిస్టేబుల్ పట్టీలను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని, విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ - మరికల్

మండలంలోని మాధవరం గ్రామంలో బీరప్ప కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బీరప్ప, గణపతి , రేణుక ఎల్లమ్మ సమేత ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని కురువ సంఘం నాయకుల మూడు రోజులు పూజా కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులచే మంత్రచరణతో గణపతి పూజ, పుణ్య వాచనం, రక్షబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, జలధివాసం, తీర్థ ప్రసాద, వితరణ, సర్వతోభద్ర, వాస్తు క్షేత్రపాలక, నవగ్రహ వంట పారాధన, విగ్రహాలకు మహోస్థాపనములు హోమాలు, విగ్రహ ఊరేగింపులు, దాన్నే దివాస ఫల పుష్ప హిరణ దివాసములు యంత్రస్థాపన, మూర్తి స్థాపన, ప్రాణం ప్రతిష్ఠ, కలశ, కుంభం, దవ్యదర్శన, పూర్ణహుతి, ప్రథమరాదన వేద ఆశీర్వచనాలు ధన, తన ,వాస్తు రూపంలో పలు పూజా కార్యక్రమలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం పెద్దలు, దేవరి పెద్ద కట్టప్ప, దేవరి వెంకట రాములు, దేవరిపెద్ద మల్లప్ప, కిష్టాపురం రాములు, కంసంపల్లి నర్సింలు, దేవరి బీరప్ప, మాదార గ్రామం కుల పెద్దలు మాదాసి కురువ ఆవుల భీమరాజు, ఆవుల చంద్రయ్య, ఆవుల మల్లయ్య, బీడీల రాములు, శివప్ప, నెంబర్ నర్సింలు, డి చిన్న నరసింహులు, దేవరి కట్టప్ప, వివిధ గ్రామాల మాదాసి కురువ కుల సంగం నాయకులు, మాధవరం గ్రామ కాంగ్రెస్ నాయకులురఘుపతిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రజావాణికి 18 ఫిర్యాదులు



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 18 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ శాలం, ఆర్డీఓ రాంచందర్ నాయక్, ఏ.ఓ జయసుధ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ - నారాయణపేట

దేశంలోని అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధులు అందించి అభివృద్ధి పరచాలని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు బడ్జెట్ లో నిధులు ఇవ్వకుండా నియంతలా పాలన కొనసాగిస్తున్నాడని డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు ఇవ్వకుండా కక్ష పూరితంగా వ్యవహరించాడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ నుంచి చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్రప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని స్వయంగా ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి విన్నవించిన బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదన్నారు. ముగ్గురు, నలుగురు ఎంపీలు ఉన్న ఆంధ్ర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయిస్తే, రాష్ట్రంలో 8 మంది ఎంపీలు అందులో ఇద్దరు కేంద్ర మంత్రులున్న తెలంగాణకు వచ్చింది మాత్రం గుండు సున్నా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి అధిక మొత్తంలో పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న తెలంగాణకు మాత్రం రూపాయి ఇవ్వకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ లా లేదని ఎన్డీఏ భాగస్వామ్య బడ్జెట్‌లా ఉందన్నారు. డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందన్నారు. బడ్జెట్ కేటాయింపులు అన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలకు, ముఖ్యంగా ఎన్డీఏ భాగస్వామ్య రాష్టాలైన యూపీ, బీహార్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ లకు మాత్రమే పెద్ద మొత్తం లో నిధులు కేటాయించి తెలంగాణ రాష్టంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాదన్నారు. తెలంగాణకు కేంద్ర నిధులు కేటాయించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన నారాయణపేట జిల్లాకు సైనిక్ స్కూల్, కృష్ణ - వికారాబాద్ రైల్వే లైన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయకుండా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో మొండి చేయి చూపిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అసమర్థత బీజేపీ ఎంపీల వల్లనే తెలంగాణ కు నిధులు రాలేదన్నారు. తెలంగాణ అభివృద్ధి పై బీజేపీ ఎంపీలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే మోదీ మెడలు వంచి రాష్ట్రానికి నిధులు తీసుకోని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న కుమారి రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు శివకుమార్, ఏఎంసీ చైర్మన్ ఆర్. శివారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్లు బండి వేణు గోపాల్, సరాఫ్ నాగరాజు, పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సలీం, ఏఎంసీ డైరెక్టర్ బోయ శరణప్ప, కోట్ల రవీందర్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరప్ప బండారోత్సవాల్లో.. ఎమ్మెల్యే





నవ తెలంగాణ - ఊట్కూర్

మండలకేంద్రంలో సోమవారం జరిగిన బీరప్ప బండారు మహోత్సవంలో మక్తల్ నియోజవర్గ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజక వర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండా లని వేడుకున్నట్లు తెలిపారు. మండలంలోని కొల్లూర్ గ్రామంలో గో టూ రు లింగేశ్వర స్వామి దేవాలయ కుంభాభిషేకం మహోత్సవంలో వచ్చిన మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు య గ్నేశ్వర్ రెడ్డి స్థానిక మాజీ సర్పం చ్ సూర్య ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి నారా యణరెడ్డి, లింగం, జలాల్ , ఓబ్లాపూర్ వెంకటేష్‌గౌడ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు మహే ష్‌రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుర్వకులస్తులు పాల్గొన్నారు.

బండారోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే..

మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలో గోటూరు లింగేశ్వర స్వామి దేవాలయ కుంబాభిషేకం, మండల కేంద్రంలోని బీరప్ప బండరు మహోత్సవ కార్యక్రమంలో మక్తల్ నియోజవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాజుల ఆశి రెడ్డి , ఊట్కూర్ మాజీ జెడ్పీటీసీలు అరవింద్ కుమార్ , అశోక్ గౌడ్ , మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింమగౌడ్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మ రెడ్డి , నిల్ గుర్తి భాస్కర్ రెడ్డి , చింతపల్లి ఆనంద్ , తరుణ్ రెడ్డి (గంగు) , గంగాధర్ చారి , తిప్రస్ పల్లి సురేష్ తోపాటు కరుమ కులస్తులు, వివిధ గ్రా మాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో ..

బీ ఆర్ ఎస్ నాయకులు అమీన్పూర్ సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఊట్కూర్‌లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు. తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్ అశోక్ గౌడ్ భారత రాష్ట్ర సమితి నాయకులు ఆశి రెడ్డి , భాస్కర్ రెడ్డి , సురేష్, ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరించాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలపరిధిలోని చిన్నపోర్ల గ్రామం నుంచి పెద్దపోర్ల గ్రామానికి వెళ్లే రోడ్ మధ్యలో చెరువు అలుగుకట్ట దగ్గర రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి తెలుసుకొని సోమవారం ఆ స్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చింతా రవి . ఎంపీడీవో ధనంజయగౌడ్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి , ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , ఓబ్లాపూర్ వెంకటేష్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల మైనార్టీ నాయకులు జలాల్ ,ఇరు గ్రామాల ప్రజలు తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. మాజీ ఎంపీ



నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో లంబడి తిరుపతయ్య, పెద్ద కుమారుడు లంబడి రవి కుమార్ - సుజన వేడుకల్లో.. మాజీ ఎంపీ మన్నెం శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వెంబడి బీఆర్ ఎస్ నాయకులు రాజేందర్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, వీరభసంతు, కొండారెడ్డి, మాజీ సర్పంచ్ కే గోవర్ధన్, రామస్వామి, ప్రజా ప్రతినిధులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల అధ్యక్షులు బీ వీరన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అయ్యప్ప అడ్వకేట్, బిజెపి మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ,ఎం వేణు, వదు వర్లకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. మాదాసి కురువ రాష్ట్ర నాయకులు రాఘవేందర్, జిల్లా నాయకులు రాచాల భీమరాజు, మాదాసి కురువ బండారి మల్లేష్, మాజీ యువక మండల అధ్యక్షులు జె మల్లయ్య, హైదరాబాద్ పాలమూరు సంఘం నాయకులు కొల్లంపల్లి శ్రీనివాసులు, కుసూరు రవి, అక్షింతలు వేసే ఆశీర్వదించారు. కాలేజీ క్లాస్ మెంట్స్, రాచాల సాయికిరణ్, నవీన్ గౌడ్, భాను కిరణ్, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.మండల పరిధి గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

చిన్నారులకు చదువుతోపాటు సంస్కారం నేర్పాలి

• ఆదిత్య పరాశ్రీ స్వామీజీ



నవ తెలంగాణ - ఊట్కూర్

బాల్యం నుంచే చిన్నారులకు చదువుతోపాటు సంస్కారం అందించాలని అప్పుడే హిందుత్వం నిలబడు తుందని అంబ త్రాయ క్షేత్రం వ్యవస్థాపకులు ఆదిత్య పరా శ్రీ స్వామీజీ అన్నారు. మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబత్రాయ క్షేత్రంలో సోమవారం వసంత పంచమి పురస్కరించుకొని క్షేత్రం వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామీజీ ఆధ్వర్యంలో సరస్వతి దేవి హోమం, ఉచిత సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు గణపతి ,సరస్వతి మాత సంకల్పం చేసుకుని చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆదిత్య పరా శ్రీ స్వామీజీ మాట్లాడుతూ బాల్యం నుంచి చిన్నారులకు చదువుతో పాటు సంస్కారం నేర్పాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాన్ని , ధర్మాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. మద్యం, మాంసాహారం శాశ్వతంగా వదిలిన వారికి స్వామీజీ నుదుటిపై నాలుకపై సరస్వతి మాత మంత్రోపదేశం చేశారు. మద్యం వీడి మాంసం తినడం మానివేసి శాఖాహారులుగా జీవించి కుటుంబాలలో వెలుగులు నింపాలన్నారు. భక్తులకు అక్షరాభ్యాసానికి సంబంధించిన పూజ సామాగ్రి ఉచితంగా అందించారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ ముంగిట్లో ముగ్గయి వెలిసింది

• అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి



నవతెలంగాణ - నారాయణపేట

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 - 26 వార్షిక బడ్జెట్ కార్పొరేట్ శక్తుల ముంగిట్లో ముగ్గయి వెలిసిందని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎఐయు కెఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల, కార్మిక వర్గాలకు, పేద , మధ్యతరగతి , రైతులకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందని అన్నారు. దేశ రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ వారు పెట్టిన పెట్టు బడులు రాక రైతాంగం ఆత్మ హత్యలు చేసుకుంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని వదిలి ఇతర రంగాలపై రైతులు ఆధార పడుటకు దేశంలో రైతాంగం ప్రయత్నిస్తుందని, చాలామంది రైతులు వ్యవసాయం గిట్టక పట్టణాలకు నగరాలకు వలస వెళ్లి నిర్మాణ రంగంలో పని చేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్లకు వడ్డీ రాయితీలు రుణ మాఫీలు చేస్తూ దేశానికి అన్నం పెట్టే రైతుకు సున్నం పెడుతుందన్నారు. దేశానికి వెన్నెముక రైతు అంటూ రైతే రాజు అంటూ రైతులను కొటేషన్లకే వాడు కుంటూ వారిని సంక్షోభం నుంచి గట్టెక్కించే ప్రయ త్నం ఒకటి ఈ బడ్జెట్లో లేదన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతు తన పంట రుణం రూ. 3 లక్షల నుంచి 5 లక్షల వరకు పరిమితి పెంచామని సంకలు గుద్దు కుంటూ సంబరపడుతుందని, ఏ ఒక్క బ్యాంకు కూడా ఒక రైతుకు ఎంత భూమి ఉన్నా రు.లక్ష 60 వేల కంటే ఎక్కువ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతాంగాన్ని మభ్య పెట్టడం కోసం పచ్చి మోస పూరితమైన మాటలు చెప్తుందన్నారు. సేంద్రియ వ్యవసాయం పెంచాలని పేరుతో ఎరువులపై సబ్సిడీలు తగ్గించిందన్నారు. కూరగాయలు, పండ్లు, పూలు పండించే రైతులకు సబ్సిడీలు ఇచ్చి ఉత్పాదక శక్తిని పెంచుటకు ప్రయత్నమే లేదన్నారు. మౌలిక వసతులు ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల కల్పన, ఆధునిక వ్యవసాయ పరికరాల సబ్సిడీపై పంపిణీ, పాడి పరిశ్రమ బలోపేతం తదితర వ్యవసాయ పరిశ్రమలు, వ్యవసాయ రంగ ఆధారిత ఉత్పాదక శక్తిని పెంచే విధంగా ఈ బడ్జెట్ లేదని పేర్కొన్నారు. రైతు వ్యతిరేక, బడుగు బలహీన వర్గాల వ్యతిరేక బడ్జెట్ కార్పొరేట్ల కొమ్ము కాస్తూ వారి అనుకూలమైన బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడాన్ని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐ యుకేఎస్) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. బడ్జెట్ ను పునః పరిశీలించి దేశ రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించి వ్యవసాయ సంక్షోభం నుంచి రైతాంగం బయటపడే విధంగా బడ్జెట్ ను రూపొందించాలని, లేనిచో రైతాంగం ఉద్యమిస్తుందని హెచ్చరించారు.

రేపు కప్పె బండారోత్సవాలు

నవతెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో తేదీ 5-02-2025 బుధవారం ఎల్లమ్మ బండారు ఉత్సవాలు, శనివారం ఏటి స్థానానికి తీసుకెళ్తారని, ఆదివారం 09-02-2025 ఆదివారం బీరప్ప పల్లకీసేవ, తేది 10-02-2025 సోమవారం బండా రు ఉత్సవము నిర్వహించ బడునని మాదాసి కురువ సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ కె.గోవర్ధన్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ బండారోత్సవాల్లో మరికల్ మండల మాదాసి కురువ కుల స్తులు వివిధ గ్రామాల కురువ సంఘం నాయకులు, స్త్రీలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు.

గట్టుతిమ్మప్ప బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ -మక్తల్

మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామ శివారులో గుట్టలపై వెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి(గట్టు తిమ్మ) బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజు గ్రామం నుంచి గట్టు తిమ్మప్ప దేవాలయం వరకు భక్తులు భారీ సంఖ్యలో ఊరేగింపుతో పల్లకీ సేవ నిర్వహించారు. దాండియా కార్యక్రమాలు భజనలు కోలాటాలు ఆడుతూ ఆలయం దగ్గరకు చేరుకొని కొండపైన ఉన్న అనంతరం గట్టు తిమ్మప్ప స్వామి వారికి కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే డా"వాకిటి శ్రీహరి ప్రట్టువస్త్రాలు సమర్పించి లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల గోవింద నామ స్మరణలతో గట్టు తిమ్మప్ప కొండలు మార్మోగాయి. ఈ నెల 4న మంగళవారం రథోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఆలయ ధర్మకర్త వైష్ణవం సురేందర్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, సంతోష రెడ్డి , మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ ఇందిరా రాములు , డాక్టర్ శ్రీనివాసరెడ్డి , గంజి గోవిందప్ప, వడ్ల సత్యనారాయణ , డాక్టర్ ఆశప్ప , బొంబాయి శంకరప్ప , వడ్ల బాలరాజు , మల్లేపల్లి, సత్యప్ప , కమ్మరి బ్రహ్మయ్య , బుడబోయి కిష్టప్ప , బాట విశ్వనాథ్ , సౌరప్ప, కురువ వెంకటరమణ ఎర్రం కోళ్ల లక్ష్మయ్య ఎర్ర తాయప్ప కర్నే చిన్నయ్య హరికేరి సౌరప్ప గణపురం వెంకటప్ప , గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ కర్ని శ్రీనివాసులు , బుడబోయి బాలు, వీ నర్సింలు, గుడిసె రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణవేణి ఉన్నత పాఠశాల ..
యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కృష్ణవేణి ఉన్నత పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిజ మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తూ విద్యార్థులను చితకబాదుతున్నారన్నారు. యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకొని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యార్థులకు సరైన మౌలిక వస్తువులు కల్పించకుండా ఫీజులు మాత్రం వేలకు వేలు వసూలు చేస్తున్నారన్నారు.పాఠశాలలో సరైన మౌలిక వసతులు, నీటి సౌకర్యం, మరుగుదొడ్లు కరువయ్యాయని అన్నారు. పాఠశాల ప్రహరీ లేదని, ఫైర్ సేఫ్టీ, ఫిట్నెస్ లేని బస్సులలో నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు.ఎంఈఓలు ,డీఈఓ తనిఖీలు చేసే పరి స్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సెలవుల రోజుల్లో సైతం పాఠశాలను కొనసాగిస్తూ.. మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఫీజులు కట్టకపోతే చిన్నపిల్లలు అని చూడకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. బయట నిలబెట్టి తల్లిదండ్రులకు ఫోన్ చేయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవ్, నరేష్, చక్రవర్తి ఉన్నారు.

కొనసాగుతున్న..
ఉపాధి హామీ సామాజిక తనిఖీ



నవతెలంగాణ - మల్దకల్

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై 14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ పనుల ఆడిట్ కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 2023-2024 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు వాటి బిల్లుల వివరాలు తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆరా తీశారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ - ఇటిక్యాల

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని బీచుపల్లి గ్రామపంచాయతీ కొండపేట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ అరుణ అధ్యక్షతన రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ పల్లె నరసింహులు, గొల్ల నరసింహులు, తెలుగు వెంకటన్న ,నాగరాజు, చిన్న ఎల్లారెడ్డి సహదేవుడు, పూజారి రామాంజనేయులు, యాక్తాపూర్ శేషన్న, బండలయ్య వెంకటన్న, కారోబార్ లక్ష్మణ్ ,పర్ష, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేయాలి

- టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్



నవతెలంగాణ - ధరూర్

విద్యార్థి, నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ, ఉపాధి కల్పనకి కృషి చేయాలని టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్ కోరారు. సోమవారం హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.సీ బల్మూరు వెంకట్‌ని టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేస్తూ విద్యార్థి, నిరుద్యోగుల పక్షాన ఉంటూ రాజీలేని పోరా టాలు కొనసాగిస్తు విద్యార్థి, నిరుద్యోగ యువతను సంఘటితం చేసి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించి యువతకు ఆదర్శంగా నిలిచిన బల్మూర్ వెంకట్‌కి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థి , నిరుద్యోగ యువ తకు అండగా ఉంటూ ఉద్యోగ ఉపాధి కోసం కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగులకు మొండి చేయి చూపించిందని, కనీసం ఈ ప్రభుత్వంలో నైన నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు పరుష రాముడు, మహబూబ్ పాష, సంతోష్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



నవతెలంగాణ - ధరూరు

మండల కేంద్రంలోని బీసీ హాస్టల్లో మధ్యాహ్నం భోజనాన్ని విద్యాధికారి తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో ఉన్న సరుకులను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు పెట్టిన భోజనాన్ని పరిశీ లించారు. విద్యార్థులకు మెనూ ప్రకారంభోజనం పెట్టాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు.

సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు అనుకూలంగా..
కేంద్ర బడ్జెట్ : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా కార్మిక వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు దూరంగా వారిపై భారం మోపీ పెట్టుబడి దారులకు లాభాలు చేకూర్చే విధంగా ఉందని విమర్శించారు. కేంద్రమే వేతన జీవులకు నెలకు 8300 వేతనాన్ని నిర్ణయించినప్పుడు, ఇది పన్ను చెల్లింపుదారులకు ఉపయోగపడే బడ్జెట్ ఏ విధంగా అవుతుందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంపద వికేంద్రీకరణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని





అన్నారు. బడ్జెట్లో 20శాతం వరకు వడ్డీ చెల్లింపులకు సరిపోతే ఇక ప్రజల ఉపాధి పెంచే చర్యలు ఏ విధంగా చేపడతారని ప్రశ్నించారు. కేంద్రం కేవలం అంకెల గారడితో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఢిల్లీ ,బీహార్ రాష్ట్రాలకు అధిక నిధుల కేటాయించి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ, విద్యా ,వైద్యం తదితర రంగాలకు గత పది సంవత్సరాలుగా నిధులలో కోతలు పెడుతున్నారని, దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు కార్మికుల జీవన ప్రమాణాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసారంగానికి చేసే కేటాయింపుల్లో గత సంవత్సరం కంటే పదివేల కోట్లు కోత విధించిన ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధరకు తీసుకున్న చర్యలు శూన్యం అన్నారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తుందని విమర్శించారు. బడ్జెట్‌ని సవరించి పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి తెలంగాణకు విభజన హామీల అమలుకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ , ఉప్పేర్ నరసింహ, బాలకృష్ణ మజ్జిగ ఆంజనేయులు, తిరుపతన్న , రామకృష్ణ , వీరేష్ , రామంజనేయులు , విష్ణు , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించాలని ధరూర్ మండల సిపిఎం నాయకులు దేవదాసు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రతి బడ్జెట్లో నిధులకు కోతలు విధిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం బడ్జెట్లో రూ.86 వేల కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం వాటిని రూ. 83 వేల కోట్లకు తగ్గించారని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు డబ్బులు రాక, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి బలోపేతం చేయాల్సింది పోయి నిధులు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ధరలు పెరిగి వేతనాలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేటి పరిస్థితుల్లో కొద్దో గొప్పో పేదల ఉపాధికి ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకానికి సైతం నిధులలో కోత విధించడం ఏమిటని ప్రశ్నించారు. బడ్జెట్‌ను సవరించి గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్ల నిధులు కేటాయించి, విద్యా ,వైద్యం తదితర ప్రజా సంక్షేమ రంగాలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల నరసింహులు , మోష , తిమ్మప్ప, ప్రవీణ్ , వినయ్ , నరసింహ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025- 26 బడ్జెట్ పేదలు, మధ్యతరగతి వ్యతిరేకమైందని, ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నదని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీ.వీ నరసింహ అన్నారు. సోమవారం గట్టు బస్టాండులో నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచుకునే విధంగా ఉంది తప్పా ఓట్లు వేసినా కోట్లాదిమంది భారతీయులకు ఉపయోగపడే విధంగా లేదని అన్నారు. పేదల దగ్గర అత్యధికంగా వసూలు చేసిన జీఎస్టీ బిల్లులను దోచి కార్పొరేట్ శక్తులకు అప్పచెప్తున్నారని అన్నారు. సంపద సృష్టికి మూలమైన సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ లేని బడ్జెట్‌గా ఉందన్నారు, విద్యా వైద్యానికి నిధులు ఆశాజనకంగా లేవని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా కేంద్ర బడ్జెట్ ఉండాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుల నర్మదా , మండల కార్యదర్శి తిమ్మప్ప , కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రెప్ప, రాష్ట్ర నాయకులు మారెన్న , హమాలీ యూనియన్ నాయకులు స్వామి , చంద్రు, బలరాముడు , వెంకటేష్, లక్ష్మన్న , భీముడు , శాంతప్ప, బుడ్డన్న , తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి తెలంగాణపై చిత్తశుద్ధిలేదు

- మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ



నవతెలంగాణ - ధరూర్ /మల్దకల్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారని మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు మేరకు.. సోమవారం జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్ష వైఖరికి నిరస నగా అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదని, తెలం గాణపై కేంద్రం వివక్ష చూపిందన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేద న్నారు. బీహార్, ఆంధ్రకి తప్పా ఎవరిని పట్టించు కోలేదన్నారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్‌లాగా ఉందన్నారు. ఏపీలో పోలవరం నిర్మాణానికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్ర ప్రభుత్వం.. తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించారు.కేంద్రంతో ఫ్రెండ్లీగా ఉండటం తమ చేతగాని తనం కాదన్నారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయిం చాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్టు కనిపిస్తోందన్నారు. మొదటి నుంచే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రాకు మాత్రం అధిక నిధులు ఇచ్చారని తెలిపారు. అయితే దానికి తాము ఎలాంటి విమర్శలు చేయడంలేదన్నారు.పునర్వి భజన చట్టంలోని తెలంగాణ రాష్ట్రానికి మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ ఇది అని విమర్శించారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి చెందిన 8మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీ లను గెలిపి స్తే..రాష్ట్రానికి కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందన్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు తెలం గాణ అభివృద్ధి పట్టదా అని నిలదీశారు. రాష్ట్రంపై ప్రేమ ఉంటే వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సి లర్లు, ఆయా స్థాయిల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - ధరూర్

వద్ద ఫిబ్రవరి 7న జరిగే లక్షల డప్పులు.. వేయి గొంతులకు సంబంధించిన వాల్ పోస్టర్లను జోగు లాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆవిష్క రించారు. పద్మశ్రీ అవార్డు గ్రహిత, మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు.. మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రతి పల్లె నుంచి ఇంటికో డప్పు ఊరుకో బస్సు తీసుకొని హైదరాబాద్లో ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ సాంస్కృతిక మాదిగల మండే గుండె చప్పుడు సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జోగు లాంబ గద్వాల జిల్లా మాదిగ కళా మండలి జిల్లా గౌరవ అధ్యక్షులు డ్యాం వెంకటన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న పాడు ఆంజనేయులు , చరణ్ , చింతరేవుల ఆంజనేయులు, అబ్రహం మాదిగ , రాములు , రంగస్వామి మాదిగ , మానప్ప, తిమ్మన్న , నాగేష్ , పరుశురాం , గోవిందు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమం వాల్ పోస్టర్లను ఎర్రవల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు ఏబీసీడీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు , పద్మశ్రీ అవార్డు గ్రహీత , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. నిర్వహించే ఈ కార్యక్రమానికి మాదిగ ఉపకులాలు , మాదిగ ఉపకులాల్లో ఎదిగిన వంటి ప్రజాప్రతినిధులు, ప్రతి మాదిగ సోదర సోదరీమణులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. డప్పు కళాకారులు , జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని మండలాలు అన్ని గ్రామాలు ఎస్సీ మాదిగ 58 ఉపకులాల ప్రతి మాదిగ సామాజిక వర్గం బిడ్డలు భుజాన డప్పును వేసుకొని మాదిగల సాంస్కృతిక చిహ్నంగా ఉన్న డప్పును ప్రతి ఒక్కరూ విధిగా తీసుకొని రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన లక్షల డప్పులతో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నగరంలో మాదిగల ఆవేదనను ప్రపంచానికి చాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు రాములు మాదిగ , ఎంఆర్పీఎస్ మండల నాయకులు ప్రభుదాస్ మాదిగ, యోహాను మాదిగ, రాముడు మాదిగ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుల పరిష్కారానికి కృషి : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి పోలీస్ అధికా రులు కృషి చేయడం జరుగుతుందని ఎస్పీ టీ శ్రీనివాసరావు అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్పీ కార్యాలయానికి వివిధ సమస్యలపై వచ్చిన 08 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలై నంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి 08 ఫిర్యాదులు అందాయని, భూ వివాదాలకు సంబంధించి 02, అన్నదమ్ముల గొడవలకు సంబందించి 01, భర్త వేధింపులకు సంబందించి 01, ఇతర అంశాలకు సంబంధించి -04 ఫిర్యాదులు అందా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై. మొగిలయ్య , గద్వాల సీఐ టీ. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాదాసి/మాదారి కురుమలకు..
ఎస్సీకుల ధ్రువపత్రాలు ఇవ్వొద్దని డీ.టీకి వినతి



నవతెలంగాణ - మల్దకల్

మాదాసి/మాదారి కురుమలకు..ఎస్సీ కుల ధ్రువపత్రాలు ఇవ్వొద్దని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీరాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్‌పోగు నరేష్ కుమార్ మాట్లాడుతూ మాదాసి, మాదారి కురుమలకు ఎస్సీకుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని అన్నారు. మండలంలో కొంతమంది మాదాసి మాదారి కురుమలు అక్రమంగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విన్నవించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మాదాసి మాదారి కురువలు లేరని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుమలు ఎస్సీ కుల ధ్రువీకరణ పొందడానికి అనర్హులని అన్నారు. తప్పుడు కుల ధ్రువపత్రాలు పొందిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు సైతం మాదాసి, మా దారి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న, మద్దిలేటి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి

నవతెలంగాణ- ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని సరస్వతి పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ మధులికరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి పూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ మధులిక రెడ్డి మొదటగా సరస్వతి దేవి పూజ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించి నూతన విద్యార్థులకు ఉచిత అడ్మిషన్ పొందే చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాలలో నూతన అడ్మిషన్ పొందినందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞాన సరస్వతి పుట్టిన రోజును పురస్కరించుకుని ఆ సరస్వతి తల్లిని గుర్తు చేసుకుంటూ ఆ చదువుల తల్లి మా అందరికీ ఈ సంవత్సరం కూడా విద్యాబుద్ధులు క్రమ క్రమంగా పెంపొందించుకునేలా చూడాలని పాఠశాల కరస్పాండెంట్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ మధులిక రెడ్డి , ప్రిన్సిపాల్ నందిని కేని, అధ్యాపక బృందం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

